# STATE LEVEL BEST TEACHER AWARD-2015

**Dr. S.Mohammad Ghouse, Reader in Zoology received the State Level Best Teacher award -2015, from the Hon'ble Chief Minister N. Chandrababu Naidu at the Teachers' Day celebration in Visakhapatnam on 05-09-2015.**



విశాఖపట్టణంలో శనివారం సాయంత్రం జరిగిన రాష్ట్రస్థాయి గురుపూజోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుంచి అవార్డులు అందుకుంటున్న కర్నూలు అధ్యాపకులు గౌస్.



మహమ్మద్ గౌస్‌ను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ తదితరులు

## ఉత్తమ అధ్యాపక పురస్కారం

**కర్నూలు విద్య:** పాత నగరంలోని ఉస్మానియా కళాశాలలో జంతుశాస్త్ర రీడర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.ఎస్.మహమ్మద్ గౌస్ రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారానికి ఎంపికయ్యారు. ఈయన 18 ఏళ్లుగా ఉస్మానియా కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు మూడు పుస్తకాలు ప్రచురించారు. జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో 14 పేపర్లు ప్రచురితమయ్యాయి. 60 జాతీయ సెమినార్లలో, 12 అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు.

## ఉస్మానియా అధ్యాపకుడికి రాష్ట్ర స్థాయి అవార్డు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : ఉస్మానియా కళాశాలలో జువాలజీ అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ ఎస్ మహమ్మద్ గౌస్ డిగ్రీ కళాశాలల విభాగంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులను జారీ చేసింది. సెప్టెంబర్ 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు.